**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.01.09.2018.**

# బిల్లులు లేకుండా అక్రమంగా జీడిపప్పు విక్రయించేందుకు సిద్ధమైన ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

***సుమారు రూ.10 లక్షల విలువైన 1400 కిలోల జీడిపప్పు స్వాధీనం***

తూర్పు గోదావరి జిల్లా, నకినేటిపల్లి మండలం, మోరిపోడు గ్రామంలో స్థానిక రైతుల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసిన జీడిపప్పును ప్రభుత్వ బిల్లులు లేకుండా చట్ట విరుద్ధంగా విజయవాడ నగరానికి తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నించిన ఆరుగురు వ్యక్తులను ది.01.09.2018న సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సుమారు రూ.10 లక్షల విలువైన 1400 కిలోల జీడిపప్పును మరియు జీడిపప్పు రవాణాకు ఉపయోగించిన రెండు బొలోరా వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన (1) కుంపట్ల వీరవెంకట సత్యశ్రీనివాస్ (35), (2) ఆచంట శ్రీనివాసరావు (43), (3) పోతురాజు రాంబాబు (50), (4) వలవల యుగంధర్ (32) (5) పోతురాజు నాగసూర్య వీరవెంకట సత్యనారాయణ మూర్తి (38)లు (6) ఏడిద సత్యనారాయణ (56) మరియు మరో నలుగురు వ్యక్తులు కలసి అక్కడ స్థానిక రైతుల వద్ద నుండి జీడిపప్పును అతి తక్కువ ధరకు కొనుగోలు చేయడం జరిగింది. మొత్తం 1400 కిలోల జీడిపప్పుకు సగభాగానికి మాత్రమే వే బిల్లులు తీసుకుని మొత్తం జీడిపప్పును రెండు బొలోరే వాహనాలలో (నెం. ఏపి05టిఎల్ 0500 మరియు ఏపి05టిఎక్స్ 6998) విక్రయించేందుకు ది.01.09.2018న విజయవాడ తీసుకువచ్చి కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్వర్గపురి రోడ్డులో విక్రయించేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ జి.రాజీవ్‌కుమార్ గారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసు సిబ్బంది పైన పేర్కొన్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సుమారు రూ.10 లక్షల విలువైన 1400 కిలోల జీడిపప్పు మరియు సరుకును తరలించిన రెండు బొలేరో వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

---xx---